
# ఉత్తర ద్వార దర్శనం

వైకుంఠ ఏకాదశి : 22.12.2023



ఎంతో చల్లనిగాలి అలా శరీరంమీదుగా వీచి గిడుతూన్నా పళ్ళు టకటకలాడిస్తుంటే అంతమాత్రం చాలదన్నట్లు ఈ మార్గశిరమాసం వచ్చిందగ్గర్నుంచి వస్తున్న తుంపరలుగా పడుతున్న మంచు బిందువులు శరీరాన్ని గడ్డకట్టిం చేస్తుంటేనూ, రెండుచేతుల్నీ ఇటూ ఆటూ భుజాలకి బిగించుకుని ఎందరో దైవదర్శనానికి ఎదురు చూస్తూ నిలబడి కన్పించే తెల్లవారుఝాము పండుగ 'ఉత్తరద్వార దర్శనం'.

ఇంత చలి, ఇంత మంచు, ఇంత కష్టం అలా ఒక్కసారి గంటలు మోగుతూ వాకిలి పెద్ద వెలుగుతో దూరంనుండి కన్పించగానే చెప్పలేనన్నిమార్లు గోవిందనామాలతో ప్రాంగణం దద్దరిల్లిపోతూ చలిని అలా పారద్రోలేస్తుంది ఆనందపారవశ్యంతో. ఇంతకీ ఈ ఉత్తరమేమిటి? ద్వారమేమిటి? దర్శనంలో గొప్పదనమేమిటి? రెండు మాటలనుకుందాం!

## ఉత్తరమే గొప్పది

మహర్షుల దృష్టి మరింత గొప్పది. వాళ్ళు మనకున్న సంవత్సరాన్ని రెండుగా చేస్తూ ఉత్తరాయణ (జనవరి 15 నుండి జూలై 15 వరకు) అలాగే దక్షిణాయనం (జూలై 16 నుండి జనవరి 14 వరకు) అని విభజించి రెంటిలోనూ ఉత్తరాయణమే గొప్పదనీ- అలాగని దక్షిణాయనాన్ని కాదనడం కాదనీ ఉత్తరాయణమంత గొప్పది కాదనీ నిర్ణయించారు.

అందుకే వివాహం గృహప్రవేశం మొదలైన అన్నిటినీ విశేషించి ఉపనయనాన్నీ ఉత్తరాయణంకోసం ఎదురుచూసి మరీ చేసుకుంటారు.

ఉత్తరాయణమైన ఆ వసంత, గ్రీష్మ, వర్ష అనే ఋతువులుమూటిలోనూ కూడా ఉత్తరమైన వసంత ఋతువునే గొప్పదిగా తెలుస్తూ శ్రీరామనవమి అయ్యే వరకూ ఏ శుభకార్యాన్నీ తలపెట్టరు.

అదే తీరుగా ప్రతి నెలలోనూ ఉత్తరమైన శుద్ధ పక్షాన్నే గొప్పదిగా లెక్కిస్తూ చంద్రుడు పెరుగుతూ వెళ్ళే పూర్ణిమవరకూ ఉన్న తిథుల్నే ఎంచుకుంటారు శుభకార్యానికి. ఆ శుద్ధపక్షంలో ఉండే రోజులోకూడా మొదటి సగాన్నీ అంటే మధ్యాహ్నం 12 గంటల వరకూ ఉన్నకాలాన్నే విశిష్టమైనదిగా నిర్ణయించారు. ఈ మధ్యాహ్నం 12 గంటల కాలంలో కూడా మొదటి సగం మరింత గొప్పదన్నారు.

అందుకే రామచంద్రుడు మైత్రముహూర్తంలో ఉదయం 6 నుండి 9 గంటలలోగా (ఉ. 8.40 ని॥ లకి) ప్రయాగవనానికి బయల్దేరాడు.

ఇదే తీరుగా శరీరంలోకూడా ఉత్తర, దక్షిణ విభాగాలని చేశారు ఋషులు. శరీరానికి ఉత్తరాన- అంటే

పైభాగంలో ఉండేది ఆలోచనలన్నిటినీ చేయగలిగినదీ అయిన బుద్ధి బ్రహ్మరంధ్రంవంటివన్నీ ఉన్న శిరసుని గొప్పదిగా తెల్పి చెప్పారు.

ఏదైనా ఓ ముఖ్య కార్యంకోసంగాని వెళ్లదలిస్తే ముందుగా నాలుగడుగుల్ని ఉత్తరానికి వేసి, ఆ మీదట వ్యక్తి వెళ్లదలిచిన దిక్కుకి తిరిగి ప్రయాణించాలన్నారు. (తస్మాదుత్తరం తో వీ ప్రయా జయతి)

అతిముఖ్యమైన సంపదని ప్రతి వ్యక్తీ తన ఇంట్లో ఉత్తరపువైపున ఉంచుకోవాలన్నారు. అందుకే భారత కాలంలో సంపదలయిన గోవుల్ని ఉత్తరానేఉంచారు. ఉత్తర గోగ్రహణమనే చరిత్ర అక్కడిదే. రాజసూయ యాగాన్ని తలపెట్టిన ధర్మరాజుకి ఉత్సవాన్ని చేసేందుక్కావలసిన సంపద లేకపోతే, అర్జునుడు ఉత్తర కురుభూములకే వెళ్ళి ధనరాసుల్ని తెచ్చాడు.

అందుకే అతనికి 'ధనంజయుడు' అనే పేరు వచ్చింది. ఈ పద్ధతిలోనే ఋషులు మన శరీరాన్ని కూడా ఉత్తర దక్షిణాలుగా విభజించారు. రెంటినీ విభజించే స్థలంగా నాభి (బొడ్డు)ని అనుకున్నారు.

అందుకే నాభినుండి పాదాలవరకూ ఉన్న స్థలాన్ని దక్షిణంగా భావిస్తూ నాభికిందనుండే శరీరానికి వెండి ఆభరణాల్నీ నాభినుండి పైనుండే శరీరానికి బంగారు ఆభరణాల్నీ పెట్టాలని శాస్త్రంద్వారా చెప్పించారు. సంపద ఉంది కదా అనే ఉద్దేశ్యంతో పాదాలకి పెట్టుకునేపట్టాలనీ, మట్టెలనీ, అందెలనీ బంగారంతో చేయించుకుని ధరించరాదనీ- అలా చేస్తే లక్ష్మీదేవిని అగౌరవపరిచినట్లేననీ కూడా చెప్పారు.

## బ్రహ్మరంధ్ర స్థానం

ఇలా ఉత్తరదక్షిణ విభాగాన్ని తెలుసుకున్నమనకి శరీరానికి ఉత్తరం శిరసు అని అర్థమైంది కదా! ఆ శిరసులోకూడా- అంటే గడ్డం దగ్గరనుండి శిరసు పైభాగంవరకూ ఉన్న భాగంలో కూడా ఉత్తరమేది? అని ఆలోచించి పూర్తిగా శిరసు మధ్యభాగమే శిరో మధ్య ఉత్తరభాగమన్నారు.

ఆ ఉత్తర భాగాన్నే బ్రహ్మరంధ్ర స్థానమన్నారు ెద్దలు. మనకి శరీరంలో కన్పించని రంధ్రాలు అతి ుఖ్యమైనవి రెండున్నాయి. ఆ రెండూకూడా శరీ పు ఉత్తరభాగంలోనే ఉండడమనేది విశేషం.

ఒకటి, రెండు కనుబొమల మధ్యనా ఉండే ఆజ్ఞా క్రంలోని రంధ్రం. నూతన వధూవరులు సుము ూర్తం వేళలో ఒకరినొకరు చూసుకునేది ఈ భ్రూ ధ్యరంధ్రాన్నే. పైకి ఏ రంధ్రమూ కన్పడకున్నా పర ర ఆకర్షణశక్తులు ఒకరినుండి ఒకరికి ప్రయా చి బ్రహ్మరంధ్రస్థానానికి తీసుకుపోయి ఆ ఆక ని శాశ్వతంగా ఉండేలా నిలువచేసే స్థానం అది ట్టే. భ్రూమధ్యరంధ్రం పవిత్రం కాబట్టే ఆ రంధ్రం గుండా చూసుకుంటూ. ఈ రంధ్రం కంటే మరింత ఉత్తరంగా ఉన్న ఆ బ్రహ్మరంధ్రం మరింత పవిత్రం కాబట్టే ఆ రంధ్రంమీద వధూవరులు ఇద్దరూ జీలకర్ర, బెల్లం మిశ్రమాన్ని (బ్రహ్మరంధ్రాన్ని తెరిపించగల శక్తిఉన్న మిశ్రమం ఇదిమాత్రమే) పెట్టుకుంటారు ఒకరి శిరసుమీద మరొకరు.

పిల్లలని తల్లి ఆశీర్వదించదలిచి అక్షతలని వేసేది- అదే తీరుగా అందరి ఆశీస్సులనీకూడా గ్రహించగల శక్తికలదీ ఇదే కాబట్టి. ఇటువంటి ఉత్తర స్థానానికి అంటే బ్రహ్మరంధ్రానికి రెండు తలుపులుంటాయి. ఈ మాట వినడానికే విచిత్రంగా మనకి అన్పిస్తుంది. ఎక్కడైనా సరే ఓ రంధ్రం ఉందనగానే దాన్ని తెరవడానికీ, మూయడానికీ రెండు తలుపులుండి తీరాలి కదా! అందుకే ఆ రెండు తలుపులనీ, సంస్కృతంలో 'ద్వారం' అన్నారు. ద్వే-అరే యస్య తత్ ద్వారమ్.

రెండు సగం నిలువు తలుపులు కలిగి, ఆ రెంటినీ తనలో ఉంచుకున్నది అని ద్వారమనే పదానికర్థం. అదుగో అలాటి రెండు తలుపులు కలిగిన ఈ బ్రహ్మ రంధ్రం మన శిరసుమధ్యభాగంలో ఉందని అర్థమైంది కదా!

ఇది మరి పవిత్రం కావాలంటే ఏదో ఒకదాన్ని ఉంచాలిగా అందులో. అందుకే భగవంతుడు ప్రతివ్యక్తి శిరసులోని ఈ రంధ్రంలోనూ తాను స్వయంగా ఉంటాడు- తననితాను ఉండాల్సిన స్థలంగా నిర్ణయించుకున్నాడు.

## వైకుంఠ ఏకాదశి నాడు

ఇటువంటి ఉత్తరద్వారంలో భగవంతుణ్ణి- ఎవరికైనాసరే ఏ భక్తుడికి ఎవరు ఇష్టులైతే ఆ భగవంతుణ్ణి. ఆ శిరసుకున్న బ్రహ్మరంధ్రాన్ని మనసుతో తెరుచుకుని దర్శించడం ఏదుందో దాన్నే ఉత్తరద్వార దర్శనం అన్నారు ఋషులు. ఈ విషయం మనకి బాగా అర్థమయ్యేందుకు వీలుగానే-

ప్రతి దేవాలయంలోనూ ఉన్న ప్రధాన దేవుణ్ణి ఈ మార్గశిర్షంలో (ఒక్కోసారి పుష్యంలో రావచ్చు) శుద్ధపక్షంలో వచ్చే ఏకాదశినాడు- రోజుకి మరింత ఉత్తరభాగమైన తెల్లవారుజామున ఉత్తర ముఖంగా మనని దర్శింపజేస్తారు. దీన్నే ఉత్తరద్వార దర్శనమని చెప్తూ గొప్పఉత్సవాన్ని చేస్తారు.

నిజానికి ఈ ద్వారాన్ని మార్గశిరమాసంలో గాయిత దంగొప్పది. మార్గశిరమాసంలోనైతే మరింతను.

## ఈ రోజున ఏం చేయాలి?

సమం కాయ శిరోగ్రీవం
ధారయన్నచలం స్థిరః
సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం
దిశశ్చ అనవలోకయన్

ఇంట్లోనే ఉత్తరపు దిక్కుని చూస్తూ బాసింపట్టు వేసుకుని కూర్చోవాలి. శరీరాన్ని బాగా పైకి లాగినట్టు, తల, శరీరం సరిగ్గా లంబాకారంలో ఉండేలాగా చేసుకోవాలి. రెండు కళ్ళని మూసుకోవాలి. శరీరాన్ని కదలకుండా నిలబెట్టి ఉంచాలి. అలాగే మనసుని



కూడా గట్టిగా కదిలిపోకుండా స్థిరంచేసుకోవాలి.

తలని ఎత్తిపెట్టి ముక్కుమీదగుండా చూపుని పైకి ప్రసరింపజేస్తూ కళ్ళని తెరవకుండానే- బ్రహ్మరంధ్రంలో ఓ ద్వారముందనీ ఆ ద్వారాన్ని తెరుస్తున్నాననీ ఆ లోపల నాకిష్టమైన ఆ దైవమున్నాడనీభావిస్తూ ఆ దైవాన్నే పాదాలనుండి శిరసువరకూ అలా నిదానంగా చూసుకుంటూ దృష్టిని నడిపించాలి. ఇదీ నిజమైన ఉత్తరద్వార దర్శనమంటే. ఇది ఈ ఒక్కరోజునే కాదు. మనం ప్రతినిత్యమూ కూడా దర్శించుకోవచ్చు. అదికూడా మన ఇంట్లో కూర్చునే. ఏ విధమైన ద్రవ్యాలూ అక్కరలేకుండా చేసుకోవచ్చుకూడా.

ఇది భగవంతుణ్ణి చేరుకోగల మార్గాల్లో శీర్షం (గొప్పది ఉత్కృష్టమైనది) కాబట్టి ఈ మార్గశిర మాసంలో అలా దర్శించండి- తరించండి.

దైవదర్శన ప్రాప్తిరస్తు!

డా॥ మైలవరపు శ్రీనివాసరావు